


# షర్గ్ తయారు చెయ్యడం ఎలా

డిజైనర్ ష్రగ్ ని ఎలా అందంగా తయారు చెయ్యాలో ఈ వీడియో లో మీరు నేర్చుకోగలరు.











ష్రగ్ తయారు చెయ్యడానికి 67cm/87cm బట్టముక్క కావాలి , అది ఎలాంటి బట్ట అయినా లేసీ గా లేదా ఫర్రీ గా ఉన్నా లేదా సీక్వెన్స్ గా ఉన్నా పర్వాలేదు , ఈ విషయం ఎప్పుడు గుర్తుంచుకోండి ,మీరు గుండు సూదులను ఎప్పుడు సిద్ధంగా ఉంచుకోవాలి. ఇంకా మీకు చివరిగా కావాల్సింది డెకరేషన్ కోసం ఫ్యాబ్రిక్ ఫ్లవర్స్ .

ఇప్పుడు బట్టను తిరగేసి అంటే అడుగుభాగం పైకి ఉంచాలి ..అంచు వద్ద రెండు మడతలు ½ అంగుళం సైజ్ లో పెట్టాలి , మీరు అలా చేస్తున్నా సమయం లో అది కదలకుండా ఉండడానికి గుండు సూదులను గుచ్చాలి , బట్ట అవతలి అంచువరకు ఇలాగే చెయ్యాలి

బట్ట అవతలి సైడ్ లోని కూడా ఇలాగే చెయ్యాలి , బట్ట కదిలిపోకుండా గుండుసూదులను గుచ్చాలి.

అలాగే సిద్ధం చేసిన బట్టని కుట్టు మిషన్ దగ్గరకు తీసుకు వెళ్ళి సూది కింద సరిగ్గా ఇన్నర్ ఫోల్డ్ ని ఉంచాలి , బట్టని సరిగ్గా ఉంచి ప్రెషర్ ఫుట్ ని కిందకి దించాలి ..అన్నట్లు పిన్స్ తియ్యడం మర్చిపోకండి .

అవతలి సైడ్ కూడా ఇలాగే చెయ్యాలి , కుట్లు వంకరటింకరగా రాకుండా ఒకే లైన్ లో ఉండేలా చూసుకోవాలి.

ఆ తరువాత బట్టని తిరగేసి టేబుల్ మీదా పరచాలి ..కుట్టిన అంచుల్ని సెంటర్ కార్నర్ వద్దకి వచ్చేలా ఫోల్డ్ చెయ్యాలి , దీని యాంగిల్ 90 డిగ్రీలలో ఉండాలి , అంచులు సరిగ్గా మ్యాచ్ అయ్యేలా చూసుకోవాలి .

అవతలి సైడ్ కూడా ఇదేవిధంగా చెయ్యాలి



బయటకు కనిపించే అంచు వద్ద  లోపలి సైడ్ 17  సెంటీమీటర్ గుర్తు పెట్టాలి , బట్టని కుడివైపు రెండు సైడ్ లో పట్టుకోవాలి , మరియు బత్తాను రివర్స్ సైడ్ తిప్పండి..సూదిని గుచ్చి కదలకుండా చేత్తో పట్టుకోవాలి .

అవతల పక్క కూడా ఇలాగే చెయ్యాలి.

ఆ తరువాత బట్ట ని మిషన్ వద్దకు తీసుకు వెళ్ళి , 17cm గుర్తు పెట్టిన చోట నుంచి ఫ్లాస్ట్ సైడ్ కి కుట్టాలి , కుట్లు పడుతున్నాయో లేదో చూసుకోవాలి అంతకు ముందుగానే సూదులను తీసివెయ్యాలి , మర్చిపోవద్దు .



అటు పక్క కూడా సరిగ్గా ఇలాగే చెయ్యాలి ..కుట్టిన బట్ట ని టేబుల్ మీద పరిచి చూస్తే మీరు అంచుల నుంచి దాదాపు 10cm కుట్టినట్టు తెలుస్తుంది .

రా ఎడ్జెస్  కుట్టడానికి అతికిన జాయింట్ వద్ద సీమ్ ఫ్లాట్ ని ఓపెన్ చేసి ¼ అంగుళం చొప్పునా డబల్ ఫోల్డ్ చెయ్యాలి ..అలా చేస్తున్నప్పుడు కదల కుండా బీడెడ్ పిన్స్ గుచ్చాలి .

మడత మొదటి చోటు కి వచ్చేవరకు బట్టకు ఇలాగే పిన్ లు గుచ్చాలి .

ప్రెషర్ ఫుట్ అంచువద్ద సరిగా అలైన్ చేసి పట్టుకోవాలి , ప్రెషర్ ఫుట్ ని కిందకు దించి కుట్టడం మొదలు పెట్టాలి .



అంచుకీ వచ్చాకే కుట్టు ని లాక్ చెయ్యాలి , బట్టను కుట్టు మిషన్ నుంచి బయటికి తీసి దాన్ని తిరగేయ్యాలి , ఇప్పుడు మీ ష్రగ్ మిమ్మల్ని మురిపిస్తూ సిద్ధంగా ఉంది .

అది కాస్త మెరిసిపోయేలా కనిపించాలి అంటే అక్కడ ఒక బ్రూచ్ ని అమార్చేస్తే చెప్పనవసరం లేదు.

రకరకాల కలర్స్ , మెటీరియల్స్ తో మీలో ఉన్న సృజనాత్మక శక్తుల్ని బయటికి తీసి మీ  ప్రియతమా వ్యక్తులకు వీటిని కానుకగా ఇవ్వండి .